**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28.08.2018.**

## ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన కేసులో నిందితుడికి జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.381/2017 సెక్షన్ 353 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ లంబాడీపేటకు చెందిన అప్పికట్ల జవహర్ (54)పై ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో ది.28.08.2018న నేరం రుజువైనందున నిందితుడికి రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

విచారణలో... ది.22.9.17న విజయవాడ నగర పాలక సంస్థ వారు పిటీషనర్స్ అదాలత్ నిర్వహిస్తున్న సమయంలో పైన పేర్కొన్న నిందితుడు మద్యం సేవించి ప్రభుత్వ కార్యాలయంలోనికి ప్రవేశించి సర్కిల్-1అసిస్టెంట్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి సి.హెచ్.అనుసూయాదేవి గారి విధులకు ఆటంకం కలిగించడం జరిగింది.

జరిగిన సంఘటనపై బాధితురాలు శ్రీమతి సి.హెచ్.అనుసూయాదేవి గారు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా పైన పేర్కొన్న నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఏపిపి కుమారి సత్యవేణి గారి వాదనల మేరకు నిందితుడిగా ఉన్న అప్పికట్ల జవహర్‌పై న్యాయ స్థానంలో నేరం రుజువు కావడంతో ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.భూపాల్ రెడ్డి గారు ది.28.8.18న నిందితుడికి రూ.2 వేల జరిమానా విధించడం జరిగింది.

---xx---